విశాలాంధ్ర కృష్ణా జిల్లా

రాము గెలుపుతో గుడివాడ పూర్తి స్థాయిలో అభివృద్ధి : దారం

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడలో కొడాలి నానిపై 53వేల మేజార్టీతో గెలిచిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గుడివాడను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి గుడివాడ ప్రజల రుణం తీర్చుకుంటారని టిడిపి బిసి సంఘం నియోజకవర్గ అధ్యక్షులు దారం నరసింహారావు అన్నారు. బుధవారం స్థానిక శ్రీనివాస సెంటర్‌లో విశ్వబ్రహ్మణ సంఘం, స్వర్ణకారులు సంఘల అధ్వర్యంలో టిడిపి అధినేత చంద్రబాబు, వెనిగండ్ల రాములు ఎన్నికల్లో విజయదుందభీ సాధించినందుకు కేక్ కట్ చేసి, మిఠయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బిసి సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు దారం నరసింహారావు మాట్లాడుతూ గుడివాడకు పట్టిన శని వదలిపోయిందన్నారు. వెనిగండ్ల రాము గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రతేక ధాన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రహ్మణ సంఘం కర్యదర్శి కంచుమెదు వెంకటదుర్గచారి, మజీ సంఘ అధ్యక్షులు యలమర్తి కోటేశ్వరరావు, స్వర్ణకారుల సంఘం ప్రధాన కార్యదర్శి మందరాపు మోహనబ్రహ్మజీ, జిల్లా విశ్వబ్రహ్మణ యువజన సంఘం అధ్యక్షులు గానుగుల రాజా, నాయకులు పిచ్చేశ్వరరావు, జె.ఎస్.ఆర్, నాని, అమరబాబు తదితరులు పాల్గొన్నారు.

పట్టాభి సీతారామయ్యకి నివాళి

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : పేర్ని కుటుంబం ఓటమితో డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య ఆత్మ శాంతించిందని కృష్ణాజిల్లా తెలుగురైతు అధ్యక్షుడు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ అన్నారు. మచిలీపట్నంలో ఎంపీగా బాలసౌరి, ఎమ్మెల్యేగా కొల్లు రవీంద్ర గెలిచిన సందర్భంగా మచిలీపట్నంమెయిన్ రోడ్డులోని డాక్టర్ భోగరాజుపట్టాభి సీతారామయ్య కాంస్య విగ్రహానికి బుధవారం పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, మచిలీపట్నానికి ఎంతో పేరు ప్రఖ్యాతులు తెచ్చిన స్వాతంత్ర సమరయోధుడు, ఆంధ్రబ్యాంకు వ్యవస్థాపకుడు, భోగరాజు పట్టాభిసీతారామయ్య స్మారక భవన నిర్మాణానికి బందరు ఎంపీ బాలసౌరి చొరవచూపినిధులు తీసుకురాగా, పేర్నినానిసృష్టించిన అడ్డంకులను చూసి చలించిన భోగరాజు పట్టాభి సీతారామయ్య ఆత్మ, పేర్ని కుటుంబం ఘోర పరాజయంతో శాంతించిందని, త్వరలోనే మచిలీపట్నంలో ప్రజలందరికి ఉపయోగపడే విధంగా ఎంపీ, ఎమ్మెల్యేల, సహకారంతో పట్టాభిస్మారకభవనాన్ని నిర్మించి, యువతకువివిధరకాలశిక్షణలు ఇప్పించి, వారి ఆర్థిక అభివృద్ధికి, ఆభవనంతోడ్పడేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీవీ ఫణికుమార్, ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి, సూరిశెట్టి హరికృష్ణ, జీఎస్ఆర్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

గుడివాడకు శనిపోయింది : రావి

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడను గత 20 సంవత్సరాలుగా పట్టి పీడిస్తున్న కొడాలి నాని అనే శని వదలిపోయిందని, వెనిగండ్ల రాము అనుకున్న విధంగా బారీ మేజార్టీని సొంతం చేసుకోవడం అభినందనీయమాని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి ప్రజావేదిక కార్యాలయంలో గుడివాడ ఎమ్మెల్యేగా బారీ మేజార్టీతో గెలిచిన వెనిగండ్ల రామును మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అభినందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గుడివాడ నియోజవర్గంలో ప్రతి ఓటర్‌కు ధాన్యవాదలు తెలిపారు. గుడివాడను వెనిగండ్ల రాము అధ్వర్యంలో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడం జరిగుతుందన్నారు. అనతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ తన గెలపుకోసం అహర్నిశలు శ్రమించిన్న అన్న రావి వెంకటేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యతో పాటు నైపుణ్యాలను వెలికితీయాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : విద్యతో పాటు నైపుణ్యంలో తనకు ఉన్న ప్రతిభను వెలికితియాలని గ్రేడ్ 1 గ్రంధాలయ అధికారి జె ప్రభుదాసు అన్నారు. పౌర గ్రంధాలయ శాఖా సంచారకుల ఉత్తర్వుల మేరకు గ్రంధాలయాలలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులలో విద్యార్థులకు బుధవారం పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. విద్యార్థులకు పుస్తక పఠనం, భగవత్ గీతా, చిత్రలేఖనం, కథలు చెప్పడం, చదవడం, తెలుగు పద్యాలు, పాటలు పాడటం వాటిలో శిక్షణ ఇచ్చి చిత్రలేఖనం పోటీలను నిర్వహించి ప్రథమ, ద్వితియ, తృతీయ బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో భగవత్ గీత టీచర్ ఎం శేషగిరిరావు, తెలుగు ఉపాధ్యాయులు సి హెచ్ అయ్యప్ప, ఇంగ్లీష్ అధ్యాపకులు కె శ్రీకాంత్, గ్రంధాలయ సిబ్బంది, విద్యార్ధిని విద్యార్థులు, పాల్గొన్నారు

దేవినేని వెంకటరమణ దంపతుల 25వ వర్ధంతి

విశాలాంధ్ర-కూచిపూడి : మండల కేంద్రమైన మొవ్వలో బుధవారం తెలుగు దేశం పార్టీ నాయకుల పరిశీలనలో మాజీ మంత్రి దేవినేని వెంకటరమణ దంపతుల 25వ వర్ధంతి వేడుకలను వెంకటరమణ యూత్ వ్యవస్థాపకులు పోతార్లంకరాము (ఫోటోగ్రాఫర్) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగు దేశం పార్టీ కృష్ణాజిల్లా ఉపాధ్యక్షుడు నన్నపనేని వీరేంద్ర దేవినేని వెంకటరమణదంపతుల ఫోటోలుకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మండవ రత్నగిరి రావు, మండవ కోటేశ్వరరావు, మండవ వెంకటేశ్వరరావు, సంకుల కోటేశ్వరరావు, మండవ పిచ్చే శ్వరరావు, కొడాలి రామకృష్ణ, జొన్నలగడ్డ రాజేశ్వరరావు, మండవ వెంకటకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు పుస్తకాలు, పెన్నులు పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు.

రామలింగేశ్వరునికి అన్నాభిషేకం

విశాలాంధ్ర-కూచిపూడి : నాట్య క్షేత్రమైన కూచిపూడి అగ్రహారంలో మాస శివరాత్రి సందర్భంగా శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేతరామలింగేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం శివయ్యకు మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకాలు, అన్నాభిషేకం నిర్వహించారు. ప్రతినెల బహుళ చతుర్దశికి నిర్వహించే అభిషేకాలలో భాగంగా వైశాఖ బహుళచతుర్దశి సందర్భంగా ప్రత్యేకంగా అన్నాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయులు (ఉయ్యూరు) చింతల పారామకృష్ణ పురోహితంలో అభిషేకాలు నిర్వహించారు. దేవాలయ అర్చకుడు పెనుమూడీసతీష్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాలను తిలకించడానికి పలువురు భక్తులు తరలివచ్చారు.

ఎంపీ, ఎమ్మెల్యేలకు అభినందనలు

విశాలాంధ్ర-కూచిపూడి : గత నెల 13వ తారీకు జరిగిన సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేసిన మచిలీపట్నం ఎంపీ బిజెపి, తెలుగుదేశం పార్టీలు బలపరిచిన జనసేన నేత వల్లభనేని బాలశౌరి, పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా లు అఖండ మెజార్టీతో విజయం సాధించినందుకు ప్రత్యేక శుభాకాంక్షలను కృష్ణాజిల్లా బిజెపి ఓబీసీ అధ్యక్షుడు డాక్టర్ పాలన అశోక్ కుమార్ బుధవారం ప్రకటించారు. కేంద్ర రాష్ట్ర నిధులతో ఈ ప్రజాప్రతినిధులిద్దరు పామర్రు నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.

చంద్రబాబును కలసిన యార్లగడ్డ

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం ఎమ్మెల్యేగా గెలిచిన యార్లగడ్డ వెంకట్రావు త్వరలో ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్న టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

చంద్రబాబు, పవన్‌కు టీడీపీ నాయకుల స్వాగతం

ఢిల్లీలో ఎన్డీఏ కూటమి సమావేశంలో పాల్గొనేందుకు తెలుగుదేశం జనసేన అధినేతలు చంద్రబాబు,పవన్ కళ్యాణ్ ఢిల్లీ వెళ్ళేందుకు గన్నవరం విమానాశ్రయానికి విచ్చేసారు. వారికి ఎమ్మెల్యేలు గన్నవరం యార్లగడ్డ వెంకట్రావు, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, జిల్లా ఎమ్మెల్యేలు నాయకులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దొంతు చిన్న, గన్నవరం మాదాల అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు, పాలడుగు నాని, కొమ్మరాజు సుధీర్, జాస్తి ఫణి, మండవ లక్ష్మీ, గూడవల్లి నరసయ్య, కోనేరు సందీప్ పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటు

- గుడివాడలో కొడాలి నాని ఘోర పరాజయం
- నాని ధీమా ఏమైపోయింది
- నానిపై భారీ అధిక్యంతో వెనిగండ్ల రాము విజయం



విశాలాంధ్ర-గుడివాడ : రాష్ట్ర ప్రజలు దాడి చేస్తే ఎవిధంగా ఉంటుందో వైసిపి అధినేత జగన్‌మోహనరెడ్డికి బాగా గుర్తు ఉండిపోయే విధంగా 2024 శాసనసభ ఎన్నికల్లు జరిగాయి. వైసిపి గతంలో గెలిచిన 151 సీట్లకు రాష్ట్ర ప్రజలు 151లో మధ్యలో ఉన్న 5 అంకెలను తొలగించి 11 సీట్లకు వైసీపీని మరిమితం చేశారు. గతంలో మనం ప్రజా పోరాటాలు చేస్తే ఏవిధంగా ఉంటాయో ప్రజా సంఘలు, ఎర్రజెండలు చూపించేవి. పోరాటాలు చేస్తేనే హక్కుల సాధించడం జరుగుతుందని, వామపక్షాలు అనుక్షణం చెప్తూనే ఉంటాయి. అయితే ఈ ఎన్నికల చూస్తే మనకు అర్థం అయిదే ఒక్కటే ప్రజలు సభ్దంగా ఉండి మరీ ప్రభుత్వంపై దాడి చేస్తే ఏవిధంగా ఉంటుందో ఈ ఎన్నికలు ప్రతి రాజకీయపార్టీలు గుర్తు పెట్టుకునే విధంగా జరిగాయి. గతంలో 23 సీట్లతో ఉన్న టిడిపి ఈ సారీ 144 స్థానంలో పోటి చేసి 135 సీట్లు సాధించింది. 2019లో ఒక్క సీట్లు సాధించి, గెలిచిన సీటును కూడా పొగొట్టుకున్న జనసేన పోటిచేసిన 21 స్థానాలలో 21 సీట్లు గెలిచింది. బిజెపి ఈ ఎన్నికల్లో 8 సీట్లు గెలిచి ఏపీలో కూడా ఖాతాలు తెరిచింది. మొత్తంగా కూటమి గెలిచి సత్తాను చూపించాయి. అయితే మనం గమనించాల్సిన విషయం ఒక్కటే ప్రజలు తిరగబడితే ఎవరైనా ఓడిస్తారన్నది సత్యం మాత్రం గుర్తు పెట్టుకోవాలి. నన్ను చూసి ప్రజలు ఓట్లు వేస్తారన్న జగన్ ఇప్పుడు ఏమి సమాధానం చెప్తారు. అంటే గర్వంతో ఉంటే ప్రజలు గర్వాన్ని ఏ విధంగా తొలగిస్తారో ఈపాటికి జగన్‌కు బాగా అర్ధమైయి ఉండాలి.

జగన్ ప్రజలను ఏవిధంగా ఇబ్బంది పెట్టారు. గతంలోనే విశాలాంధ్ర అనేక కథనాలలో తెలిపిన విషయాన్ని గుర్తు చేస్తున్నాం. జగన్ పాలన ముందుగా వలంటరీ వ్యవస్థ గురించి చెప్పక తప్పదు. వైసిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వలంటీర్లు 2 సంవత్సరాలు ప్రజలపై పెత్తనం చేశారంటే ఇష్టం లేని వారిపై కక్ష సాధింపుగా రేషన్‌కార్డు తొలగించడం, ఇంటిలో ఏదైనా కార్యక్రమం చేసుకుంటే మాకు సమాచారం ఇవ్వకుంటే ఎలా, ఇసుకా, కంకర, రాళ్ళు రోడ్లుపై వేస్తే ఎలా, కొత్తగా పెళ్ళిన వారు కార్డులో నమోదు కావాలంటే వలంటీర్లకు చెప్పాలి. ఇలా అనే ఆంక్షలతో ప్రజలను బెంబేలు పెట్టారు. ఏదైనా వ్యతిరేకంగా మాట్లాడితే సంక్షేమ పథకలను నుండి తొలగించడం చేశారు. ఈ జగన్‌మోహనరెడ్డి చెప్పుకునే విధంగా సచివాలయాలు గురించి చెప్పాలి, కొన్ని చోట్ల అన్న క్యాంటిలను తొలగించి సచివాలయాలను ఏర్పాటు చేయడం, సచివాలయం ఉద్యోగులు కనీసం వార్డులో ఉన్న ప్రజా పతినిధులను కూడా లేకచేయపోవడం, రైతులు పండించిన పంటకు సకాలంలో డబ్బులు చెల్లించకపోవడం, అమ్మఒడి పేరుతో ఇంట్లో ఇద్దరు పిల్లులు ఉంటే ఒక్కరికి ఇవ్వడం, ముఖ్యంగా విద్యుత్ బిల్లు 300 యూనిట్లు వస్తే పింఛన్లు తొలగించి, సంక్షేమ పథకాలు అందకపోవడం ఇలా ఒక్కటి కాదు. అనేకం చేయడంతో ప్రజలు జగన్ ప్రభుత్వంపై తిరగబడి దాడిచేయడం వల్లే 11 సీట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

ల్యాండ్ టైటిలింగ్ యాక్టు కొంపముంచిందా..?

ప్రత్యేకంగా ల్యాండ్ టైటిల్ యాక్టు, ఉద్యోగుల వ్యతిరేకత, నమ్ముకున్న సచివాలయం ఉద్యోగులు జగన్ వస్తే మళ్ళీ మనం వార్డులకే పరిమితం కావాలి, అదే చంద్రబాబు వస్తే సచివాలయలను తొలగిస్తే మనం డిపార్టుమెంట్‌లోని కార్యాలయలో ఉండవచ్చు అనే అలోచన, రాజధాని విషయంలో జగన్‌మోహనరెడ్డి ఆడిన మూడు ముక్కల అటతో కనీసం పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరులో ఒక్కసీట్లు కూడా రాలేదంటే జగన్‌ను ఏవిధంగా వ్యతిరేకించారో వచ్చిన ఫలితాల చూస్తే అర్థమౌతుంది. జగన్ ప్రతిఇంటికి డబ్బులు ఇచ్చాను అనుకున్నాడు. కానీ ప్రజలపై పెనుభారాలు వేశాడు.

ప్రజల తిరుగుబాటు

ప్రజలు ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తే ఏవిధంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. గుడివాడ నియోజకవర్గ విషయానికి వస్తే గుడివాడ అంటే కొడాలి నాని అని చెప్పె వారికి ఈ ఎన్నికలు పూర్తిస్థాయిలో బుద్ధి చెప్పాయి. ప్రజలు తిరస్కరిస్తే ఏ విధంగా ఉంటాయి అంటే కొడాలి నాని 4 సార్లు గెలిచిన మెజార్టీ మొత్తం కలపితే 50 వేలు దాటలేదు, కానీ ఈ సారి ఎన్నికల్లో గుడివాడలో టిడిపి తరుపున పోటీచేసిన వ్యక్తి వెనిగండ్ల రాము, రాజకీయ నేపథ్యం లేని కుటుంబం, కనీసం ఒక్కసారి అయిన గుడివాడలో ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల్లో ఏ పార్టీ తరుపున కూడా ప్రజలకు తెలియని వ్యక్తి చేతితో కొడాలి నాని ఘోరంగా 53 వేల ఓట్ల వెనకంజతో ఓడిపోయాడు. దానికి ప్రదాన కారణం టిడిపి అధినేత చంద్రబాబు, అయన కుమారుడు లోకేష్‌లను తనదైన బాణిలో ఇష్టానుసారంగా వ్యంగంగా, తిట్లదండకం, ఉమ్మడి కృష్ణాజిల్లాలో మంత్రి పదవిని పొందిన వారు మళ్ళీ గెలవలేదని నిజం చేస్తు ఓటమి చవిచూశాడు. మాజీ మంత్రి కొడాలి నాని గతంలో బూతు మాటలను ఇష్టపడిన ప్రజలు, ఇప్పుడు ఆ మాటలతో విసుగేత్తి పోయారని, పట్టణంలో కొంతమంది వైకాపా నాయకులు రౌడీలుగా కొనసాగుతూ అక్రమంగా ఆస్తులను లాక్కొంటున్నారని, క్యాసినో, పేకాట, ఇసుక, మట్టి ఇతర కొన్ని విషయలలో ఆక్రమంగా డబ్బును సంపాదించారనే విమర్శలు రావడంతో కొడాలి ఓడిపోవడం జరిగింది. అదే ఎన్ఆర్ఐ వెనిగండ్ల రాముకు కలసి వచ్చిన విషయం. అందుకే కొడాలి నానిపై 53వేలపై చిలుకుతో గుడివాడ ఎమ్మెల్యేగా గెలుపును అందుకున్నారు. నియోజవర్గంలో 2,07,371 మంది ఓటర్లు, 230 పోలింగ్ బూత్‌లున్నాయి. వీరిలో పురుషులు 96,580, స్త్రీలు 1,01,781, మంది ఉన్నారు. జండర్స్ 10 మంది ఉన్నారు. అందులో 1 లక్ష 71 వేల 604 పోల్ అయినవి, వెనిగండ్ల రాము 1,09,980, కొడాలి నాని 56,940 ఓట్లు రాగ వెనిగండ్ల రాము 53 వేల 40 మెజార్టీ వచ్చింది. 17 రౌండ్లు రాము తన అధికృతని ప్రదర్శించాడు.

పామర్రు నియోజకవర్గంలో టీడీపీకి భారీ మెజార్టీ

విశాలాంధ్ర-కూచిపూడి : గత నెల 13వ తారీకున జరిగిన సార్వత్రిక ఎన్నికలలో భాగంగా పామర్రు నియోజకవర్గంలో ఎన్డిఏ అభ్యర్థి వర్ల కుమార్ రాజా 17 రౌండ్లలో 29,134 ఓట్లు మెజార్టీ సాధించి విజేతగా నిలిచి పసుపు జెండాను ఎగరవేసి రికార్డు సృష్టించారు.. అలాగే పోస్టల్ బ్యాలెట్ లో సైతం 556 ఓట్లు మెజార్టీ సాధించారు. కుమార్ రాజాకు 92853 ఓట్లు రాగా, వైయస్సార్సీపి తరఫున పోటీ చేసిన సిట్టింగ్ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ 63719 ఓట్లు సాధించుకున్నారు. అదేవిధంగా ఎన్డీఏ అభ్యర్థికి పోస్టల్ బ్యాలెట్ లో 1336 వైసీపీ అభ్యర్థికి 780 ఓట్లు లభించాయి. నియోజకవర్గం 17 రౌండ్లలో ప్రతి రౌండ్ కుమార్ రాజా తన ఆధికృతను చాటుకున్నారు. నియోజకవర్గంలో పెదపారుపూడి, పామర్రు, మొవ్వ, పమిడిముక్కల తోట్లవల్లూరు మండలాలు ఉన్నాయి కుమార్ రాజా కి లభించిన మెజార్టీలో మొవ్వ మండలం నుంచి 7577 ఓట్లు మెజార్టీ లభించాయి. మొవ్వ మండలంలో ఒకప్పుడు కాంగ్రెస్.కు, ప్రస్తుతం వైసీపీకి మెజార్టీ ఇచ్చిన గ్రామాల్లో సైతం టిడిపి మెజార్టీ సాధించింది. చంద్రబాబు నాయుడు ప్రకటించిన సంక్షేమ పథకాలు, ఎన్నారై ఓట్లు, తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీలు కలసి ఉమ్మడిగా పోటీ చేయటం ఒక ఎత్తైతే శిధిలమైనన రహదారులు, మురుగు పంట, కాలవలపై నిర్లక్ష్యం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలుపై దృష్టి పెట్టడం లాంటిసమస్యలువైసీపీకి శాపంగా పరిణమించి షాక్ ఇచ్చాయన్నదిబహిరంగ రహస్యం. గ్రామాల వారీగా పోవ మండలం లో వచ్చిన ఓట్ల వివరాలు ఇవే.. భట్ల పెనుమర్రులో తెలుగుదేశంకు 1390, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి 745 ఓట్లు వచ్చాయి. అలాగే కూచిపూడిలో 1452 టిడిపికి రాగా, వైసీపీ వైసీపీకి 934 వచ్చాయి. బార్లపూడిలో 240ు191, పెదసనగల్లులో 1426-905, అయ్యంకిలో 12 36-836, చినముత్తేవిలో 10 53ు657, పెదపూడిలో 1447-747, అవురుపూడిలో 499-326, పాలంకిపాడులో 266-172, నిడుమోలులో 1251-1141, మంత్రి పాలెం లో 935-525, యద్దనపూడిలో 480-285, మొవ్వలో 1549-1418, గూడపాడులో 466ు-228, మొవ్వ పాలెంలో 398ు181, కొండవరంలో 279ు-223, పెదముత్తేవిలో 10 65-778, వేములమడలో 714-442, కోసూరులో 2176 ు1404 ఓట్లు టిడిపికు వైసీపీకిలభించాయి. అలాగే కాజలో తెలుగుదేశంకు 2899 వైయస్సార్సీపీకి 1829, పద్దా రాయుడు తోటలో తెలుగుదేశం పార్టీకి 648, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి 205 ఓట్లు లభించాయి.సీవల్లను, నావల్లను, వరమడిగినకుంతి, ఇంద్రుని వల్ల, శాపమిచ్చిన భూదేవి, పరుశురాముడు తదితరుల శాపల వల్ల కర్ణుడిచావు రాసిపెట్టినట్లు వైయస్సార్సీపి కూడా ఎంతమంది శాపాలు తగలటంతో ప్రతిపక్ష హెూదాకు కూడా సరిపడనిసీట్లు వచ్చాయని పలువురు పబ్లిక్ గానే విమర్శించటం కొసమెరుపు!!

కుమార్ రాజాకు అభినందనలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : తెలుగుదేశం పార్టీ పామర్రు నియోజకవర్గంలో భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా విజయం సాధించిన వర్ల కుమార్ రాజాను మండల పార్టీ శ్రేణులు నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, ఆ పార్టీ సీనియర్ నాయకులు సూరపనేని వెంకట సత్యనారాయణల ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో తరలి వెళ్లి పూలమాల, పుష్పగిచ్చాలు, చాలువాలతో బుధవారం సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ స్థాయి నాయకులు సూరపనేని వెంకట రమణ బాబు, గుండపునేని శ్రీనివాసరావు, ఉజ్జినేని అనిల్ కుమార్, దానబోయిన వెంకటనారాయణ, కాగిత లక్ష్మీనారాయణ, పునుకొల్లు కన్నబాబు, గుద్దేటి సుధాకర్, దూళ్ల జమ్మి బాబు, కాంద్రు జయరాజు, నాగదేసి సునీత, కలపాల కిషోర్, కొమ్మ నారాయణస్వామి, మంగ దొడ్డి శ్రీనివాసరావు, కనుమూరి ఈశ్వరరావు, పాగోలు కాటమరాజు, చిలక ధనరాజు, కూచిపూడి సుబ్బయ్య, రాచూరి ప్రభుదాసు, జాజుల రమేష్, జాస్తి రామచంద్రరావు, ఉమ్మడి సుబ్రహ్మణ్యం, సన్నాల అశోక్, జెన్యావుల రామచంద్రారావు, దాసు రమేష్, గోగం రామారావు, ఒంపుగళ్ళ సుబోస్, తదితర నాయకులు పాల్గొన్నారు.

బుద్ధప్రసాద్‌కు లక్ష్మీకాంతం శుభాకాంక్షలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన మండలి బుద్ధప్రసాద్‌కు జిల్లా మాజీ కలెక్టర్ బి లక్ష్మీకాంతం శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం సాయంత్రం మండలి బుద్ధప్రసాద్ నివాసానికి తన కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన లక్ష్మీ కాంతం బుద్ధప్రసాద్‌కు పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. తెలుగు భాషాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న బుద్ధప్రసాద్ అవనిగడ్డ నియోజకవర్గం నుండి 4 వ పర్యాయం శాసనసభ్యునిగా గెలుపొందడం అభినందనీయం అన్నారు. గతంలో బుద్ధప్రసాద్ శాసనసభ్యునిగా ఉన్న సమయంలో తాను కృష్ణాజిల్లా కలెక్టర్‌గా పనిచేశానని నియోజకవర్గంలో బుద్ధప్రసాద్ ఆ సమయంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు. అభివృద్ధి కాముకుడు, నిరంతర శ్రామికుడు అయిన మండలి బుద్ధప్రసాద్ గెలుపు నియోజకవర్గానికి శుభపరిణామం అని లక్ష్మీకాంతం అన్నారు.

సజావుగా కౌంటింగ్ : ఎస్పీ

విశాలాంధ్రబ్యూరో, మచిలీపట్నం : సజావుగా సార్వత్రిక ఎన్నికలు నిర్వహించేందుకు కృషి చేసిన పోలింగ్, కౌంటింగ్, కీలక బందోబస్తు విధుల్లో పాల్గొన్న పోలీస్ సిబ్బందికి, కేంద్ర రాష్ట్ర బలగాలు, ఇతర శాఖల అధికారులకు కృష్ణా జిల్లా పోలీస్ శాఖ తరపున ప్రత్యేక అభినందనలు అని కృష్ణాజిల్లాఎస్పీ అదన అశ్మి అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు- 2024 ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నాటినుండి కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు జిల్లాలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా, ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్య పరుస్తూ, వారిలో అవగాహన పెంపొందిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించబడేలా, కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా కృషిచేసిన జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి, కేంద్ర సాయుధ బలగాలకు ప్రత్యేకం గా అభినందనలు తెలియజేస్తున్నానని,పోలింగ్ ప్రక్రియతో పాటు కౌంటింగ్ ప్రక్రియ పూర్తవడానికి నిర్విరామంగా కృషి చేసి ప్రశాంత వాతావరణం లో ఎలాంటి హింసాత్మక చర్యలకు, గొడవలకు, అల్లర్లకు తావు లేకుండా ఎప్పటికప్పుడు ఇతర శాఖ అధికారులను సమన్వయ పరుచు కుంటూ, అనుమానితులపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేస్తూ విజయవం తంగా ఎన్నికల ఫలితాలు విడుదల అయ్యేంతవరకు అహర్నిశలు కృషి చేసిన హెూంగార్డు స్థాయి నుంచి అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారుల వరకు ప్రతి ఒక్కరికి అభినందనలని అన్నారు. ప్రతి ఒక్కరూ విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించడం, సమయస్ఫూర్తిగా వారికి కేటాయించిన విధులు శక్తి వంచన లేకుండానిర్వహించడంవల్లే ప్రశాంత వాతావరణం లో ఎన్నికలనుసజావుగా నిర్వహించగలిగామని తెలిపారు.

ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడాలి

వాతావరణ కాలుష్యాన్ని నివారించడంకోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని కృష్ణా జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి అన్నారు. బుధవారంపర్యావరణ పరిరక్షణదినోత్సవంసందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ,యాంత్రిక జీవన విధానంలో అలవాటు పడిపోయిన ప్రజలు పర్యావరణానికి హానిచేసే కారకాలను తగ్గించి పర్యావరణానికి హితం చేసే విధంగా మొక్కలను పెంచాలని సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు స్వార్థాన్ని విడనాడి సమాజానికి మేలు చేకూరే విధంగా తమ ఇంటి లో ఎంతమంది కుటుంబ సభ్యులు అయితే ఉంటారో అన్ని మొక్కలు నాటే విధంగా ప్రతి ఒక్కరు ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. రానున్న భవిష్యత్తు తరాలలో వాతావరణాన్ని కాలుష్యాన్ని తగ్గించి పచ్చని చెట్లతో కూడిన స్వేచ్ఛ వాయువులను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. వారంలో కనీసం ఆరు గంటలు మోటార్ వాహనాలను వాడకుండా వాకింగ్ ద్వారా పనులు పూర్తి చేసుకునే విధంగా ప్రతి ఒక్కరు కార్యాచరణ రూపొందిస్తే అందరూ సమిష్టిగా 10% కాలుష్యాన్ని తగ్గించిన వారు అవుతామని తెలిపారు.

నియోజకవర్గంలో మండలికి భారీ మెజార్టీ

విశాలాంధ్ర-అవనిగడ్డ : అవనిగడ్డ శాసన సభ స్థానాన్ని జనసేన అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ భారీ మేజారిటీతో కైవశం చేసుకున్నారు. ప్రత్యర్థి అభ్యర్థి అయిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబుపై బుద్ధప్రసాద్ 46,434 ఓట్ల ఆదిఖ్యతతో విజయం సాధించారు. గడిచిన 70 సంవత్సరాలుగా నియోజకవర్గంలో ఎవరూ సాధించలేని భారీ మేజారిటీని మండలి బుద్ధప్రసాద్ సాధించి అవనిగడ్డ రాజకీయ చరిత్రలో ఒక కల్కితురాయిగా నిలిచారు. గత నెల 13 వ తేదిన జరిగిన ఎన్నికల్లో అవనిగడ్డ నియోజకవర్గంలో మొత్తం 1,86,465 ఓట్లు పోలవ్వగా కూటమి జనసేన అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్‌కు 1,13,460 ఓట్లు రాగా, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబుకు 67,026 ఓట్లు లభించాయి. దీంతో 46,434 ఓట్లు మేజారిటీతో గెలుపొందినట్లు ఆర్.ఓ బాలసుబ్రహ్మణ్యం ప్రకటించి సుబ్రహ్మణ్యం మండలి బుద్ధప్రసాద్‌కు గెలుపు దృవీకరణపత్రం అందచేశారు. 13వ తేదిన జరిగిన ఎన్నికల్లో మొత్తం 12 మంది అభ్యర్థులు పోటీ పడగా మూడవ స్థానంలో నోటాకు 1952 ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అందె శ్రీరామమూర్తికి 1068 ఓట్లు రాగా, ఇండిపెండెట్ అభ్యర్థి బోయిన బుద్ధప్రసాద్‌కు 689 ఓట్లు, బిఎస్పి అభ్యర్థి గుంటూరు నాగేశ్వరరావుకు 436, జై భీమ్ పార్టీ అభ్యర్థి సముద్రాల అంబేద్కర్‌కు 420, ముంగల వెంకట నాంచారయ్యకు 345, వెంట్రాప్రగడ ఆనంద్ కుమార్‌కు 313, నీలా మనోహర్ బాబుకు 27, తానంకి చంటికి 190, మత్తి పుష్పకుమార్ 184, నాదెళ్ళ గిరిధర్ నాయుడుకు 125 ఓట్లు వచ్చాయి. విషయం ఏమిటంటే వైయస్ఆర్‌సిపి అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబు సొంత గ్రామం అయిన బందలాయిచెరువులో జనసేన అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్‌కు 574 ఓట్లు రాగా, సింహాద్రి రమేష్ బాబుకు 342 ఓట్లు రావంతో సొంత గ్రామంలోనే మేజారిటీ కోల్పోయిన సింహాద్రి రమేష్ బాబు బందలాయి చెరువులో మండలి బుద్ధప్రసాద్‌కు 232 ఓట్లు అపూర్వ మేజారిటీ ఆ గ్రామ ప్రజలు ఇచ్చారు.

పర్యావరణాన్ని కాపాడుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : పపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం మచిలీపట్నం జిల్లా కోర్టు ఆవరణలో డిఎల్ఎస్ఏ వారు ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా జడ్జి కె .అరుణ సారికపాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మచిలీపట్నం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బూరగడ్డ అశోక్ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవ రోజున మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం మంచి కార్యక్రమమని ఆయన అన్నారు. మొక్కలను పెంచడం వలన పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని, వాతావరణంలో మార్పులు రావడంతో సకాలంలో వర్షాలు పడతాయని, ప్రజలలో అనారోగ్య సమస్యలు ఎక్కువ తలెత్తకుండా ఉంటాయని ఆయన అన్నారు. ఇంటింటికో మొక్కను పెంచి పర్యావరణాన్ని రక్షించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి కె.అరుణ సారికతో పాటు మచిలీపట్నం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బూరగడ్డ అశోక్ కుమార్, పర్మినెంట్ లోక్ అదాలత్ జడ్జిరామకృష్ణ, మణికంత, సిహెచ్ ముసలయ్య, కే.గోపాలకృష్ణ డిఎల్ఎస్ఏ మెంబర్స్ అండ్ పేనల్ అడ్వకేట్ ఎస్. ప్రియ సుధ, కే.నాగశ్రీనివాసరావు, గోవర్ధనమ్మ, శ్రీదేవి, న్యాయవాదులు, కోర్టుసిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షిద్దాం : భాస్కరరావు

విశాలాంధ్ర-బంటుమిల్లి :- పర్యావరణాన్ని పరిరక్షించి భావితరాలకు మంచి ఆరోగ్యాన్ని అందిద్దామని బంటుమిల్లి జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ఎం బాస్కర్ రావు అన్నారు .ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా బుధవారం బంటుమిల్లి జూనియర్ సివిల్ కోర్ట్ నందు మొక్కల నాటే కార్యక్రమాన్ని జూనియర్ సివిల్ జడ్జి ఎం భాస్కర్ రావు,బార్ అసోసియేషన్ లాయర్లు, కోర్టు సిబ్బంది తో కలిసి బంటుమిల్లి జూనియర్ కోర్ట్ నందు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బంటుమిల్లి జూనియర్ సివిల్ జడ్జి ఎం . భాస్కర్ రావు మాట్లాడుతూ ప్రపంచంలో అడవులు అంతరించిపోవటం నదులు, సముద్రాలలో ప్లాస్టిక్ వ్యర్థాలు ద్వారా వచ్చే కాలుష్య ప్రభావం చేత మానవాళికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని కనుక అడవులను పెంచు తూ, నీటి వనరులు పునర్ధరించే కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారి పేర్కొన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ లాయర్లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 5వ తారీఖు ఈ కార్యక్రమం నిర్వహించడం తో సరిపెట్టకుండా ప్రతిరోజు పర్యావరణాన్ని కాపాడేందుకు తమ వంతు కృషి చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో లాయర్లు యాళ్ల శ్యాంబాబు, పల్లెం వెంకటేశ్వరరావు, ఇల్లూరి రాయుడు, అలేఖ్య సూపర్నెంట్ అంజని భాయ్, సోమేశ్వరరావు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

ఎన్నికల సామగ్రి భద్రం

– జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ జిల్లాలో ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా పూర్తికావడంతో జిల్లా ఎన్నికల అధికారి మార్గనిర్దేశనంతో అధికారులు ఎన్నికల సామగ్రిని భద్రపరిచే కార్యకలాపాలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా బుధవారం కలెక్టరేట్‌లోని ప్రత్యేక గోదాములో ఎన్నికల్లో ఉపయోగించిన స్టాట్యుటరీ కవర్స్, ఫారాలు, రిజిస్టర్లు వంటి ఇతర ఎన్నికల సామగ్రిని భద్రపరిచే కార్యక్రమాన్ని కలెక్టర్ డిల్లీరావు అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తయినందున ఈసీఐ, సీఈవో మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల సామగ్రి, ఎన్నికల ఇతర సామగ్రిని సురక్షితంగా భద్రపరచడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో ఉపయోగించిన ఈవీఎం, వీవీప్యాట్‌లను పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా మార్గదర్శకాల మేరకు గొల్లపూడిలోని ప్రత్యేక గోదాములో భద్రపరుస్తున్నట్లు తెలిపారు. ఇతర సామగ్రిని కూడా సురక్షితంగా భద్రపరుస్తున్నట్లు కలెక్టర్ డిల్లీరావు వెల్లడించారు.

ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నగరంలోని కలెక్టరేట్లో గుడ్డ, నారతో చేసిన పర్యావరణహిత సంచులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని అరికట్టాలన్నారు. గుడ్డ, నారతో చేసిన సంచులనే వాడాలన్నారు ప్రతి ఒక్కరూ పర్యావరణహిత జీవన శైలి అలవర్చుకోవాలన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ భావితరాలకు కాలుష్య రహిత వాతావరణం అందించాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కలెక్టర్ ఢిల్లీ రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వి. శ్రీనివాసరావు, కాలుష్య నియంత్రణ మండలి ఇంజనీర్ పి.శ్రీనివాసరావు ఉన్నారు.

ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్‌లో....

ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కొల్లేటి రమేష్ నిర్వహించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్ఆర్ఆర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం యూనిట్ 2 మరియు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారి సంయుక్త సహకారంతో ఎస్ఆర్ఆర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే భాగ్యలక్ష్మి ప్రారంభించారు మొక్కలు నాటడం పర్యావరణాన్ని రక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని తెలిపారు. ప్రస్తుత సమాజంలో కాలుష్యం వ్యాప్తి ఎక్కువైందని దాన్ని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పర్యావరణాన్ని పరిరక్షించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల అధ్యాపకులు డాక్టర్ బాలసుబ్రహ్మణ్యం, పీడీలు డాక్టర్ కోటేశ్వరరావు, డాక్టర్ యుగంధర్, డాక్టర్ కె ఆర్ జి శేషు కుమార్, డాక్టర్ నాగార్జున మరియు ఎన్టీఆర్ జిల్లా యువజన శాఖ మేనేజర్స్ పాల్గొన్నారు

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

ప్రకృతిని రక్షిద్దాం-భావితరాలకు ఆదర్శంగా నిలుద్దాం : డీఆర్ఎం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ప్రకృతిని రక్షిద్దాం-భావితరాలకు ఆదర్శంగా నిలుద్దాం అని విజయవాడ డిఆర్ఎం నరేంద్ర ఎ.పాటిల్ పిలుపు నిచ్చారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం డిఆర్ఎం,ఇతర అధికారులు,భారత్ స్కౌట్స్& గైడ్స్ ,పాఠశాల విద్యార్థులతో కలసి మొక్కలు నాటి, పర్యావరణాన్ని కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు.ప్లాట్‌ఫాం నెం.1లోని బాపు వెయిటింగ్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించి డిఆర్ఎం ఎనర్జీ కన్జర్వేషన్‌లో విజయవాడ డివిజన్ సాధించిన విజయాలతో కూడిన పర్యావరణ దినోత్సవ బ్రోచర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా డిఆర్ఎం మాట్లాడుతూ రాబోవు కాలంలో పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకొవాలని అప్పుడే భవిష్యత్తు తరాలవారికి స్వచ్ఛమైన గాలి,నీరు లభిస్తుందన్నారు. హరిత పర్యావరణ వ్యవస్థ పట్ల ప్రతి ఒక్కరు నిబద్ధత,స్ఫూర్తితో పునరుద్ధరించాలన్నారు. గ్రీన్ హౌస్ వాయువుల ఉద్గారాలను తగ్గించడం, ప్లాస్టిక్‌పై సంపూర్ణ నిషేధం సాధించాలన్నారు. తడి పొడి చెత్తను వేరు చేయడం వంటి ప్రాముఖ్యతను వివరించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నివారించాలని,అన్ని పర్యావరణ లక్ష్యాలను,క్లీన్ & గ్రీన్ ఇండియాను సాధించడానికి స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం విజయవాడ పార్శిల్ కార్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమంలో డీఆర్ఎం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిఆర్ఎంలు పీఈ ఎడ్విన్ (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్), శ్రీనివాసరావు కొండ (ఆపరేషన్స్),సిఎంఎస్ డాక్టర్ ఎమ్.సౌరీబాల, తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమలో.. తెలుగు మహిళా శ్రేణుల సంబరాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సార్వత్రిక ఎన్నికలో టీడీపీ విజయ కేతనం పై టీడీపీ తెలుగు మహిళా శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. బుధవారం విజయవాడ 51వ డివిజన్‌లో పశ్చిమ నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు సుకాశి సరిత ఆధ్వర్యంలో ఆ డివిజన్‌లోని టీడీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి మహిళాలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సరితా మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి మద్యనిషేధ హామీని తుంగలో తొక్కాడన్నారు. నవరాత్నాల్లో ఒక రత్నమని ప్రజల్ని నమ్మించి ఆ రత్నం ద్వారానే ఐదేళ్లలో తన ఖజనాకు లక్ష కోట్లు దోచుకున్నాడని తెలిపారు. మద్య నిషేధ హామీని జగన్ రెడ్డి రాయిగా మార్చి మహిళల జీవితాలపైకి విసిరాడని మండిపడ్డారు. ఈ ఐదేళ్లలో మద్యం అమ్మకాల్లో లక్షల కోట్లు వచ్చాయని తెలిపారు. మద్యం తయారీ, సరఫరా విక్రయాలు అన్నింటికి కర్త కర్మ క్రీయ జగన్‌రెడ్డేనని చెప్పారు. తన పార్టీ వారితోనే నాసికరం మద్యం తయారు చేయిస్తూ దాన్నే అధిక ధరలకు అమ్ముతూ, ఐదేళ్లలో వేల మంది పేదల ప్రాణాలు తీసారని తెలిపారు. అలాగే రాజధాని ప్రాంతంలో మహిళ రైతులు, ఎన్టీఆర్ కుమార్తె భువనేశ్వరి పై చేసిన అసత్య ప్రచారాలు, సొంత చెల్లి రోడెక్కి న్యాయ పోరాటం చేయడం, ఇలా ప్రతి చోటా గడిచిన ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో కన్నీరు పెట్టాని మహిళలులేరన్నారు. జగన్మోహన్‌రెడ్డికి రాష్ట్ర మహిళల ఉసురు తగిలిందన్నారు. ఎన్డీఏ కూటమి ద్వారా రాష్ట్ర ప్రజలకు మంచి జరుగుతోందని తెలిపారు. అత్యంత భారీ మెజారిటీతో గెలుపొందిన కేశినేని చిన్నీ, సుచనాలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత మహిళా మణులు నజీమా, ఎల్.శాంతి, లంకా బుజ్జి, మల్లీశ్వరి, షకీలా, అపర్ణజ్యోతి, వరలక్ష్మీ, రామలక్ష్మీ, మరియమ్మ, లక్ష్మీ, మీరాభిమున్నిసా, పార్వతీ, జరీనా, నిర్మల శాంతి పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తలపై దాడులు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : మండలంలోని సోబాయిగుడెం గామంలో ఎన్నికల ఫలితాలు తెలుగుదేశం పార్టీకీ అనుకుంలంగా రావడంతో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వెల్ది అనిల్ మరికొందరు సాంబారాలు చేసుకుంటుండగా వైకాపా కార్యకర్తలు రాడ్లతో కర్రలతో డాడి చేశారు. అనిల్‌కు తలపై బలమైన గాయం కావడంతో రక్తం ఎక్కువ పోవడంతో నందిగామ ప్రభుత్వం ఆసుపత్రి తరలించారు. అనిల్ గ్రామ వైకాపా నాయకులు గ్రామ సర్పంచ్‌అయిన పాపినేని. వెంకటేశ్వరరావు, మరి కొందరు నాపై డాడీ చేశారని పోలీస్ వారికి పిర్యాదు చేసాడు. మండలంలోని ముచ్చింతాల గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొమ్మినేని. సత్యనారాయణ కు చెందిన పది ఎకరాలు వారిగడ్డి వాము ను గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టగా కాలి బూడిద అయినది. సుమారు రెండు లక్షలు రూపాయల నష్టం వాటిలింది.. అలాగే పెనుగంచిప్రోలు లో తుపాన్ కాలానిలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సంబరాలు చేసుకుంటుండగావారిపై వైకాపా కార్యకర్తలు దాడులకు పాల్పదారు.. ఈ సంఘటనాలపై కేసులు నమోదు చేసి తగ్గ చర్యలు తీసుకోనున్నట్లు ఎస్ ఐ. పి. రాంబాబు తెలిపారు.

అంగన్వాడీ ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవం

విశాలాంధ్ర-వత్సవాయి: మండలం లోని దబ్బాకుపల్లి పెంటేల వారి గూడెం పోలంపల్లి గంగవల్లి పోచవరంవేములనర్వ కంభంపాడు కాకరవాయి మొదలగు గ్రామాలలో అంగన్వాడి సెంటర్లలో అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు కలిసి నేలను చదునుగా చేసి ఆకుకూరలు కూరగాయలు విత్తనాలు వేసినారు మరియు కంపోస్టు ఎరువులు గుంతలను ఏర్పాటు చేసి మూత పెట్టించారు ప్రతి అంగన్వాడి సెంటర్లో మునగా నిమ్మ కరివేపాకు బొప్పాయి మొక్కలను వేశారు...

కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి.

విశాలాంధ్ర-నందిగామ: నందిగామ ఐసిడిఎస్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.సిడిపిఓ భాగ్య రేణుక పర్యవేక్షణలో నందిగామ మండలంలోని అంగనవాడి కేంద్రాల్లో ఆవరణలో అంగన్వాడి టీచర్లు మొక్కలు నాటారు.అంగన్వాడి సూపర్వైజర్లు కరుణ, వెంకట రావమ్మ, తారబీ లు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతని కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణలో పెరటిలో ఔషధ మొక్కలు, పండ్ల మొక్కలు,నాటడం ద్వారా ప్రకృతి ని కాపాడుకోవడం వల్ల సకాలంలో వర్షాలు కుదుస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అంగనవాడి సహాయకురాండ్లు పాల్గొన్నారు.

గోద్రెజ్ మై ఫార్మ్‌ను ఆవిష్కరించిన క్రీమ్‌లైన్ డైరీ ప్రోడక్ట్స్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశపు డైవర్సిఫైడ్ అగ్రి బిజినెస్ దిగ్గజం గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ (జీఏవీఎల్) అనుబంధ సంస్థయిన క్రీమ్‌లైన్ డైరీ ప్రోడక్ట్స్ లిమిటెడ్ (సీడీపీఎల్) నేరుగా గోద్రెజ్ వ్యవసాయ క్షేత్రం నుంచి వినియోగదారుల ఇంటి ముంగిట్లోకి తాజా పాలు అందించేలా గోద్రెజ్ మై ఫార్మ్ పాలను ఆవిష్కరించింది. గోద్రెజ్ మై ఫార్మ్ పాలు నేరుగా గోద్రెజ్ స్వంత ఫార్మ్ నుంచి సోర్స్ చేయబడి, పాశ్చరైజ్ చేయబడతాయి. అధునాతన టెక్నాలజీతో ప్యాక్ చేయడం వల్ల సహజసిద్ధమైన రుచి, పోషక విలువలను కోల్పోకుండా తాజాగా ఉంటాయి. ఈ పాలను, తీయడం నుంచి వినియోగదారులకు చేర్చే వరకు ప్రక్రియ అంతా ఆటోమేటెడ్‌గా, మనిషి చేయి తగలని విధంగా ఉంటుంది. ఫీడింగ్ నుంచి బ్రీడింగ్ వరకు సరఫరా వ్యవస్థ అంతా సింగిల్ పాయింట్ నుంచి నియంత్రించబడుతుంది.

సోనీ ఇండియా నుంచి యుఎల్టీ పవర్ సౌండ్ సిరీస్ స్పీకర్లు, హెడ్‌ఫోన్‌లు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సోనీ ఇండియా, వైర్‌లెస్ స్పీకర్లు, నాయిస్ క్యాన్సలింగ్ హెడ్‌ఫోన్‌ల కొత్త సిరీస్ యుఎల్టీ పవర్ సౌండ్ సిరీస్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. మీరు అరేనాలో ముందు వరుసలోకి ప్రవేశించినట్లు భావించేలా ఇవి రూపొందించబడ్డాయి. సంగీత ప్రియుల కోసం రూపొందించబడిన ఈ సిరీస్, మీ హృదయాన్ని కదిలించేలా రూపొందించబడిన శక్తివంతమైన లోతైన ధ్వనిని ఉత్పత్తి చేస్తుంది. కొత్త శ్రేణిలో వైర్‌లెస్ స్పీకర్‌లు యుఎల్టీ టవర్ 10, యుఎల్టీ ఫీల్డ్ 7, యుఎల్టీ ఫీల్డ్ 1, వైర్‌లెస్ నాయిస్ క్యాన్సలింగ్ హెడ్‌ఫోన్‌లు యుఎల్టీ వేర్ ఉన్నాయి. సిరీస్‌లోని అన్ని మోడళ్లలో యుఎల్టీ బటన్ ఉంటుంది. ఒకటి లేదా రెండు విభిన్న సౌండ్ మోడ్‌లతో సంగీతాన్ని మెరుగుపరచడం ద్వారా తన సిగ్నేచర్ ధ్వని నాణ్యతను అందిస్తుంది.

అమెజాన్ ఇండియా క్రియేటర్ యూనివర్సిటీ అండ్ క్రియేటర్ కనెక్ట్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : క్రియేటర్ యూనివర్సిటీ, క్రియేటర్ కనెక్ట్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. క్రియేటర్ యూనివర్శిటీ అనేది డైనమిక్ క్రియేటర్ ఎకానమీలో అభివృద్ధి చెందడానికి అవసరమైన సాధనాలు, జ్ఞానంతో కంటెంట్ సృష్టికర్తలను సన్నద్ధం చేయడానికి రూపొందించబడిన విద్యా కార్యక్రమం. పేరొందిన, ఔత్సాహిక ప్రభావశీలలను కలిగి ఉండే ఈ ప్రోగ్రామ్ కంటెంట్ సృష్టికర్తల యొక్క విస్తృత అవసరాలను తీరుస్తుంది. వనరుల ప్రత్యేక ఎంపిక ద్వారా, అమెజాన్ మార్కెట్‌ప్లేస్‌లో స్థిరమైన వ్యాపారాన్ని పెంపొందించడానికి ఈ ప్రోగ్రామ్ పాల్గొనే వారికి ఫౌండేషనల్ జ్ఞానం, ఆచరణాత్మక వ్యూహాలను అందిస్తుంది.

వేణుగోపాలస్వామి సన్నిధిలో వసంత దంపతులు

విశాలాంధ్ర-గంపలగూడెం : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గంపలగూడెం మండలం నెమలి గ్రామంలో వేంచేసియున్న స్వయం భూ శ్రీ వేణుగోపాలస్వామి వారిని మైల వరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్ర సాదు బుధవారం సతీ సమేతంగా దర్శిం చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి పవళింపు సేవలో పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కృష్ణప్రసాద్, ఆయన సతీమణి శిరీషకు ఘనంగా స్వాగతం పలికారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ఆకాంక్షించారు.

అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. బుధవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ మాట్లాడుతూ జగన్ అరాచక పాలన నుంచి రాష్ట్రానికి ఉపశమనం లభించింది అన్నారు. ఎన్డీయే కూటమి గెలుపు మాదిగల గెలుపు నినాదంతో ఎన్నికల్లో ప్రచారాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించామన్నారు. కూటమి నాయకులకు అభినందనలు తెలుపుతున్నామన్నారు. తెదేపా వెనుకబడిన వర్గాలకు ఈ ఎన్నికల్లో ప్రాధాన్యత కల్పించడం పట్ల హర్షణ వ్యక్తం చేశారు.జగన్ పాలనలో మాదిగలు అనేక రకాలుగా ఇబ్బందులు పడటంతో పాటు తీవ్రంగా నష్టపోయారన్నారు.చంద్రబాబు పాలన రావాలని తాము అందరం అకాంక్షించామని అందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేశామన్నారు. తమ అశయాలకు అనుగుణంగా భవిష్యత్తులో ఇదే తరహాలో తమ సామాజిక వర్గానికి అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పిస్తారని ఆశిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో దళిత వర్గాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చెట్టిరాజు,అదివాసి మేధావుల ఫోరం అధ్యక్షులు అనుముల వంశీ,నవ్య చర్మకార సంఘం అధ్యక్షులు వెజెండ్ల సుబ్బారావు,వనం నాగేశ్వరరావు, ప్రసాద్ మల్లాది, కేశవరపు ఆశీర్వాదం, పూనూరు జార్జి, తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): వేసవి కాలం పూర్తి ఆయ్యే వరకు పాటు ఎక్స్ రే సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ, ఎక్స్‌రే క్లబ్, అంజలి, గీతాంజలి, దుర్గాతేజ లయన్స్ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో దాదాపు 65 రోజుల పాటు మజ్జిగ పంపిణీ చేశారు. బుధవారం సాంబమూర్తిరోడ్డులో మజ్జిగ పంపిణీ కార్యక్రమం ముగింపు జరిగింది. ఈ సందర్భంగా ఎక్స్‌రే గ్రూప్ సంస్థ కొలూరి మాట్లాడుతూ గత 10ఏళ్లుగా ఈ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ వేసవిలో కూడా ఏప్రిల్ 1వతేదీ నుంచి జూన్ 5వతేదీ వరకు సుమారు 15వేల మందికి మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. 90 మంది సభ్యులు దాతలుగా సహకరించారని, ప్రతి రోజు వేరు వేరు ప్రాంతాల్లో మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అలాగే బోడి ఆంజనేయ రాజు మాట్లాడుతూ నాణ్యమైన మజ్జిగ కొనుగోలు చేసి పంపిణీ ప్రాంతానికి చేర్చి బాటసారులకు పంపిణీ చేయడంలో ఛైర్మన్ గోపు రాము, వైస్ ఛైర్మన్ పొత్తూరి సీతారామరావుల కృషికి అభినందనీనయమని చెప్పారు. సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కనకవల్లి, చామర్తి వెంకట సుబ్బయ్య, వి.సర్వేశ్వరరావు, సిహెచ్.సురేష్, బ్రహ్మదేశం వసంతకుమార్, దుంపల లక్ష్మీకుమారి, వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గంటేడి సుజాతా నాయుడు, కే.మాణిక్యం, గుర్రం ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు శిక్షణ

విశాలాంధ్ర- కంచికచర్ల: కంచికచర్ల,శాఖా గ్రంథాలయం నందు బుధవారం నాడు సమ్మర్ క్యాంప్ లో డాన్స్ మాస్టర్ బిట్ర రాహుల్ కుమార్ విద్యార్థులకు డాన్స్ నేర్పినారు. డ్రాయింగ్ మాస్టర్ సర్వేశ్వర రావు విద్యార్థులకు డ్రాయింగ్ నేర్పినారు. ఎమ్.కనకారావు విద్యార్థు లకు క్రాఫ్ట్ వర్క్ నేర్పినారు.పాటలు పాడించడ మయినది.ఆయుష్ డిపార్ట్ మెంట్ నుండి యోగా మాస్టర్ మేడూరి మాణిక్యాలరావు రావు విద్యార్థులకు యోగాసనాలు నేర్పినారు.అనంతరం విద్యార్థుల చే పుస్తక పఠనం చేయించడ మయినది,చెస్,మ్యూజికల్ చైర్స్ ఆడించడమయినది.ఈ కార్యక్రమంలో గ్రేడ్ 2 గ్రంథాలయాధికారి అల్లూరు రామచంద్రుడు పర్యవేక్షించారు.

దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : అమ్మవారి కొండపైన ధర్మపదం వేదిక వద్ద మహాదేవ్ కూచుపూడి నాట్య క్షేత్రం, గుంటూరు వారిచే మామిడాల పావని(నృత్య గురువు) శిష్య బృందం చే కూచిపూడి నృత్యప్రదర్శన నిర్వహించడం జరిగినది.ప్రదర్శించిన అంశములు : 1.శ్రీ విఘ్న రాజం భజే, 2.త్రినేత్రం, 3.జనుత శబ్దం, 4.బ్రహ్మాంజలి, 5.రుక్మిణి ప్రవేశం, 6.వినాయక కౌత్వం, 7.భో శంభో, 8.నాట్యహేల, 9.ఆలోకాయే శ్రీ బాలకృష్ణం, 10.కొలువై ఉన్నదే, 11.అదిగో అల్లదిగో, 12.మహిషాసుర మర్దిని నృత్య ప్రదర్శన గావించారు. సోనిక, తన్వీ, జ్యోత్స్నిక, హారిణి, హేమ, వివిక్త, లాస్య, దుర్గా మరియు జయలక్ష్మి. ఈ కార్యక్రమంను అమ్మవారి దర్శనార్థం విచ్చేసిన పలువురు భక్తులు తిలకించారు.

నీట్-2024 ప్రవేశ పరీక్ష జాతీయస్థాయి ఫలితాల్లో 'శారద విద్యా సంస్థల'కు ఉత్తమ మార్కులు

విశాలాంధ్ర - విజయవాడ ఎడ్యుకేషన్ : ఈ నెల 4 వ తేదీన విడుదలైన నీట్ -2024 ప్రవేశ పరీక్ష ఫలితాలలో మొఘల్రాజపురంలో శారద విద్యాసంస్థలకు చెందిన సీనియర్ బై.పి.సి విద్యార్థులు జాతీయస్థాయిలో యు. నాగపవన్ -656, వి. తోరణ్ కార్తీక్ -632, పి.ఇందురెడ్డి-621, పి.రమ్య నాగసాయి 606 ఆర్. సిందుసిరి 602 మొదలైన వారు మంచి మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించారని, తమ విద్యా సంస్థలకు చెందిన 150 మంది విద్యార్థులు నీట్-2024 ప్రవేశ పరీక్ష వ్రాయగా సుమారు 75 మంది సీటు సాధించే మార్కులు సాధించారని, తక్కువ మందితోనే ఇటు రాష్ట్రస్థాయిలోనే కాకుండా అటు జాతీయస్థాయిలో కూడా ఇంత మంచి ఫలితాలను సాధించడం తమకు చాలా సంతోషంగా ఉందని, విద్యా సంస్థల ఛైర్మన్ డా? వై రమేష్ బాబు తెలిపారు. ఈ విధమైన మార్కులు సాధించడానికి చక్కని ప్రణాళిక, అధ్యాపకుల సలహాలు సూచనలు, విద్యార్థుల కృషి తల్లిదండ్రుల సహకారం ఎంతో ఉందని తెలియచేశారు.150మంది సాధారణ విద్యార్థులలో 75 మంది నీట్-2024 ప్రవేశ పరీక్షా ఫలితాలలో మంచి మార్కులు సాధించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని, పరిమితమైన విద్యార్థులతో ఇంతమంచి రిజల్ట్స్ సాధించారని, ఆంతేగాక తమ కళాశాల పూర్వవిద్యార్థులు తమ తల్లిదండ్రులు కోరిక మేరకు తాము అనుకున్న మెడికల్ కాలేజీలలోనే సీటు సంపాదించే మార్కులు సాధించి తమ మెడిసిన్ విద్యను అభ్యసించడం ఎంతో ఆనందంగా ఉందని విద్యాసంస్థల యం.డి వై. శారదాదేవి తెలిపారు.తమ విద్యార్థులు మంచి సీటు సాధించే మార్కులు సాధించడంలో విద్యార్థుల కృషి, పట్టుదలతో పాటు, మేనేజ్మెంట్ మరియు అధ్యాపక బృందం సహాయసహకారాలు కూడా ఉండడం తమకు ఎంతో ఆనందంగా ఉందని కళాశాలల అడ్వైజర్ ఈ యస్ ఆర్ కె ప్రసాద్ మరియు జి.యమ్ జి.వి రావు తెలిపారు.

అతిపెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న పర్యావరణం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మానవుని స్వార్థపూరిత చర్యల మూలంగానే గతంలో ఎన్నడూ లేనంత అతిపెద్ద సంక్షోభాన్ని పర్యావరణ ఎదుర్కొంటుందని, ప్రభుత్వాలకు ఒక స్పష్టమైన సమగ్రమైన విధానం అంటూ లేకపోవటం కూడా ఇందుకు కారణమని విశ్రాంత ఇంజనీర్ ఎస్.సదాశివం ఆవేదన వ్యక్తంచేశారు. బుధవారం స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండా శివరామిరెడ్డి, వై.మల్లి ఖార్జునరావు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

అందరి కృషితోనే పర్యావరణ పరిరక్షణ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అందరి కృషితోనే పర్యావరణ పరిరక్షణ జరుగుతోందని బీఆర్‌టీయస్ వాకర్స్ క్లబ్ డిప్యూటీ గవర్నర్ డాక్టర్ బ్రహ్మదేశం వసంతకుమార్ అన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని మొక్కలు నాట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవళి చేసే ఎన్నో పనుల వల్ల భూమి పర్యావరణం కాలుష్యం చెంది. ఎన్నో మార్పులు జరిగి ఈ ప్రపంచం ప్రమాదంలో ఉందన్నారు. ముఖ్యంగా చెట్లను నరికి వేయడం వల్ల ఈ గ్రహంచాలా సమస్యలు ఎదుర్కొవలసి వస్తుందని తెలిపారు. ఇప్పుడు దీనిని ఆపకపోతే మన భవిష్యత్తుపై మరింత ప్రమాదకరంగా ప్రభావం చూపుతోందన్నారు. ప్రమాదం జరగకుండా ఉండాలంటే సమయం కేటాయించుకొని ప్రతి ఒక్కరు చెట్లను నాటాలని పిలుపునిచ్చారు. మన కోసం మన తర్వాతి తరం కోసం పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ కార్యదర్శి కొండాయగుంట రాము, జోన్ ఛైర్మన్ గుర్రం ఏడుకొండలు, వీరంకి గోకర్ణేశ్వరరావు, పోతుల విల్సన్, రాజు, మురళి తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **PANACKAMATTATHU ELEZABETH VARGHESE** (Old Name), **W/o. GOGINENI SUNEEL BABU**, residing at D.No. 1-26, Near Nandhi Water Plant, Rayanapadu, Vijayawada, NTR Dist- 521241, A.P. I have Changed my name as **ELEZABETH VARGHESE** (New Name), **W/o. GOGINENI SUNEEL BABU**, Henceafter my name is Known as **ELEZABETH VARGHESE** (New Name), **W/o. GOGINENI SUNEEL BABU**, for all purposes.